జీఆర్‌టీలో స్వర్ణ ఉగాది

సిటీబ్యూరో, మార్చి18, (నమస్తే తెలంగాణ): జీఆర్‌టీ జ్యువెల్లర్స్ ఉగాది సందర్భంగా ప్రత్యేకమైన స్వర్ణ ఉగాది ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా విభిన్న ఆఫర్లను అందించనుందని జీఆర్‌టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ ఆనంద్‌అనంత పద్మనాభన్ తెలిపారు. బంగారు ఆభరణాల కొనుగోలుపై గ్రాముకు రూ.50 తగ్గింపు, పాత బంగారు ఆభరణాల మార్పిడిపై గ్రాముకు రూ.75 అదనపు ప్రయోజనం, డైమండ్ అండ్ అన్‌కట్ డైమండ్ కొనుగోలుపై (సాలిటైర్స్ మినహా) 10 శాతం తగ్గింపు, వెండి వస్తువుల మేకింగ్ చార్జీలపై 25శాతం తగ్గింపు, వెండి ఆభరణాల ఎంఆర్‌పీపై 10శాతం తగ్గింపు ఉంటాయని తెలిపారు.

నేషనల్ అకాడమీ ఆఫ్‌కన్‌స్ట్రక్షన్ లో కొత్త కోర్సులు

సిటీబ్యూరో, మార్చి18, (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ డిజైన్ రంగంలో కొత్త కోర్సులను ప్రారంభించింది. ఇంటీరియర్ డిజైనింగ్ అండ్ ల్యాండ్‌స్కేప్ డిజైనింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. డిప్లోమా లేదా డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులని, వివరాల కోసం www. nac. edu. inను సంప్రదించాలని సూచించారు.

అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

(మొదటిపేజీ తరువాయి)

పనిచేసి ప్రజాభిమానం చూరగొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి తెలంగాణ ప్రజలందరూ ఇబ్బందుల గురవుతున్నారని విమర్శించారు. ఈనెల 20న షాపూర్‌నగర్‌లో ఎంజేఎస్ గార్డెన్ (ఫంక్షన్ హాల్)లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పాండాల సతీశ్ గౌడ్, మాజీ కార్పొరేటర్‌ను బాబురావు శ్రవణ్ కుమార్, నాయకులు సయ్యద్ ఎజాజ్, కర్రే జంగయ్య, కర్రే లావణ్య, ఇర్ఫాన్, మేకల హరినాథ్, మట్టి శీను, రాజు గౌడ్, పోచయ్య, పిట్ల రాజు ముదిరాజ్, అశోక్, గణేశ్, మల్లేశ్ యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో ఆశల జీవితాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇవేవి పట్టించుకోకుండా తప్పని సరిగా ఒక ఆశా వర్కర్ నెలలో ఐదు గురు గర్భిణులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అది కూడా 12 వారాల వారిని మాత్రమే నమోదు చేయాలంటూ ఆదేశాలు ఇస్తున్నారు. డెలివరీ కేసుల నమోదు ఆధారంగా రివ్యూస్ ఇచ్చి వేతనాలు ఇస్తుండటం గమనార్హం. కేసీఆర్ కిట్‌లేకపోవడం, ప్రస్తుతమున్న కిట్ అమలు చేయకపోవడంతో డెలివరీ కేసుల నమోదు తగ్గుదల ఏర్పడటం వల్ల ఆశవర్కర్లు ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే ఆశల వేతనాలు పెంచి, వారికి ఆర్థిక భరోసానిచ్చింది.

బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడం వెనుక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పోరాటం కూడా ఉందని ప్రశంసిస్తూ మంగళవారం ఆమెను అభినందిస్తున్న యునైటెడ్ పులే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్లా శివ శంకర్, ఆర్వీ మహేంద్ర, గోప సదానందం, కొట్టాల యాదగిరి, హమాలీ శ్రీను, విజేందర్ సాగర్, ఏల్చాల దత్తాత్రేయ , నరహరి, నరేష్, కుమార స్వామి , ప్రవీణ్, లింగం, అశోక్, మేకల లలిత యాదవ్, పావని గౌడ్ తదితరులు

ఏళ్లు గడుస్తున్నా కదలని ఎల్ ఆర్ఎస్

మొదటి దశలోనే 75వేలకు పైగా అప్లికేషన్లు
కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణ

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ) ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం గందరగోళంగా మారింది. ఓవైపు దరఖాస్తుదారులకు ఫీజులు చెల్లించాలని నోటీసులు వస్తూంటే.. మరోవైపు ఇప్పటికీ మొదట దశ ప్రక్రియ కూడా పూర్తి కాని దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ ప్లాట్లను క్రమబద్ధీకరించాలని ఐదారేళ్ల కిందటే నామా మాత్రపు ఫీజులను చెల్లించినా... ఇప్పటివరకు మొదటి దశ ప్రక్రియ కూడా పూర్తి కాకపోవడం ఆందోళన కలిగిస్తుంది. జీపీ లే అవుట్లు, అనధికారిక వెంచర్ల పరిధిలో ప్లాట్లను క్రమబద్ధీకరించాలనే లక్ష్యంతో జారీ చేసిన ఎల్ఆర్ఎస్ ప్రయోజనాలు నీరుగారిపోతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా దరఖాస్తులను అధికారులు పరిశీలించకపోవడంతో స్కీం ఫలితం లేకుండా పోతుంది. ఎల్ఆర్ఎస్ స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఆదాయ వనరులుగానే భావించడంతో ఏళ్లుగా మొదట దశలో జరగాల్సిన పరిశీలన కూడా జరగడం లేదు. దీంతో ఒక్క హెచ్ఎండీఏ పరిధిలోనే 75వేలకు పైగా మొదటిదశ(ఎల్1)లో ఉన్నాయి. ముందుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించకుండా కేవలం ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీంతో ఎల్ఆర్ఎస్ పథకం వచ్చినా తమ దరఖాస్తులకు మోక్షం రావడం లేదని ఆందోళన చెందుతున్నారు.

ముందుకు కదలని పరిశీలన...

2020లో వచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్ కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయి. రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలోనే సింగిల్ ప్లాట్ వారీగా రూ.1000, వెంచర్ వారీగా రూ.10వేలు చెల్లించి నమోదు చేసుకున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 3.75 లక్షల దరఖాస్తులలో 15 నుంచి20 వేల దరఖాస్తులు తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తుల్లో 70నుంచి 80వేల లోపు దరఖాస్తులకు మాత్రమే ఫీజులు చెల్లిస్తే క్రమబద్ధీకరించేందుకు అవకాశం ఉంది. వాటికి మాత్రమే ఫీజులు చెల్లించాలని సమాచారం. అయితే మిగిలిన 2లక్షల దరఖాస్తుల్లో మెజార్టీ అప్లికేషన్లు మొదటి దశ పరిశీలన కూడా పూర్తి కాలేదు. ఇక ఎల్2, ఎల్3 పూర్తి అయితే గానీ ఫీజులు చెల్లించే అవకాశం ఉండదు. కానీ ఎల్1 దశలో రెవెన్యూ, ఇరిగేషన్‌తోపాటు, హెచ్ఎండీఏ అధికారులు సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సి ఉంటుంది. కానీ ఏళ్లు గడుస్తున్నా.. ఫీజులు చెల్లించిన దరఖాస్తులు మొదటి దశను దాటక పోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాము చెల్లించిన దరఖాస్తు ఫీజులను పరిగణనలోకి తీసుకుని, పరిశీలన పూర్తి చేస్తే ఫీజులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు. అయితే ఇటీవల కొన్ని దరఖాస్తులకు ఫీజులు చెల్లించాలని సమాచారం చేరవేస్తోంది. సమగ్ర పరిశీలన చేయకుండా ఫీజులు చెల్లించడం ఎందుకని ఫీజు ఇంటిమేషన్ సమాచారం వచ్చినా దరఖాస్తుదారులు స్పష్టమైన విధివిధానాల కోసం ఎదురుచూస్తున్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ : మంజుల

ఎన్‌సీసీ అభ్యర్థుల ఎంపికలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల

ఆలేరు టౌన్, మార్చి 18 : ఎన్‌సీసీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఎన్‌సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఎన్‌సీసీ అభ్యర్థుల ఎంపికలో వారు మాట్లాడారు. జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు గల యువతను తయారు చేయడం కోసం ఎన్‌సీసీ దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు రెండు సంవత్సరాలపాటు సైనిక విభాగానికి సంబంధించి పలు అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. 74మంది విద్యార్థులు హాజరు కాగా, శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి 50మందిని ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ వరంగల్ బెటాలియన్ అధికారులు అజిత్ కదమ్, బాబాసాహెబ్ గీతే, ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి : సీపీఎం

పెంచికల్‌పహాడ్‌లో ఎండిన పొలాలను పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, మార్చి 18 : కరువు తీవ్రతతో ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి రూ.30వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాటలో భాగంగా మంగళవారం మండలంలోని రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో ఎండిన పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 200 ఎకరాలకు పైగా వరి పంట ఎండిపోయిందన్నారు. పట్టణంలోని గచ్చుబాయి చెరువు నుంచి సాయి రెడ్డికుంట, సంగరోనిచెరువు నింపితే ఉన్న కాస్త పొలాలనైనా కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 29న తాసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే మహాధర్నాలో రైతులు, కూలీలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యుడు సిలివేరు ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

నాగులకుంటను సుందరీకరించాలి : ఐద్వా

నాగులకుంటను పరిశీలిస్తున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రామేశ్వరి

చౌటుప్పల్, మార్చి 18 : నాగులకుంట సుందరీకరణ చేపట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి అన్నారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాగుల కుంటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుంట చుట్టూ కంప చెట్లను తొలగించి మురుగు నీరు కుంటలోకి చేరకుండా చూడాలన్నారు. వర్షం నీటితో కుంటను నింపి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం వార్డుల్లో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా, నాయకులు బండారు నర్సింహ, బత్తుల దాసు, బావండ్లపల్లి స్వామి, అంజిరెడ్డి, రేష్మ, రాజు, మల్లేశం, జానీ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), మార్చి 18 : మండల కేంద్రానికి చెందిన ఆదినారాయణగౌడ్, వంగరి మురళి, తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్యామల రమేశ్, మొరిపిరాలకు చెందిన ముప్పిడి మల్లమ్మ ఇటీవల మృతిచెందారు. కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి రూ.20వేలు సాయం చేయగా.. మంగళవారం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.

హెచ్ఎండీఏకు నూతన సెక్రటరీగా గంగాధర్

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ) హెచ్ఎండీఏకు నూతన సెక్రటరీగా కె. గంగాధర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తుండగా హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు తీసుకోనున్నారు. గతంలో హెచ్ఎండీఏ ఎస్టేట్ ఆఫీసర్‌గా పనిచేసిన ఆయన మరోసారి సెక్రటరీ హోదా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ సెక్రటరీగా చంద్రయ్య కొనసాగుతుండగా ఆయనను విధుల నుంచి తప్పించి గంగాధర్‌ను ప్రభుత్వం నియమించింది.

థర్డ్ పార్టీతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల పర్యవేక్షణ

కొత్తగా పీఎంసీ ఏజెన్సీ నియామాకానికి హెచ్ఎండీఏ చర్యలు

సిటీబ్యూరో, మార్చి 18(నమస్తే తెలంగాణ): ఔటర్ రింగు రోడ్డు నుంచి ఫోర్త్ సిటీని అనుసంధానం చేసేలా హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ చర్యలు చేపట్టింది. రావిర్యాల నుంచి రీజనల్ రింగు రోడ్డు మీదుగా అమన్‌గల్ వరకు 41 కి.మీ. పొడువైన గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు ప్రస్తుతం భూ సేకరణ సాగుతుండగా తాజాగా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ బాధ్యతలను అప్పగించింది. థర్డ్ పార్టీ ఏజెన్సీ ఈ పనులను పర్యవేక్షించనుంది. డీపీఆర్ రూపకల్పన, ప్రాజెక్టు పర్యవేక్షణ వ్యవహారాలను ఈ ఏజెన్సీ చేతికి అప్పగించనుంది. అయితే హెచ్ఎండీఏ పరిధిలో ఇప్పటివరకు ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల నిర్మాణం చేయగా తొలిసారి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ బాధ్యతలను థర్డ్ పార్టీకి అప్పగించడంపై చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే భూసేకరణ వివాదస్పదమైన నేపథ్యంలో 30 నెలల పాటు ప్రాజెక్టు పర్యవేక్షణపై బాధ్యతలను ఆ ఏజెన్సీకి హెచ్ఎండీఏ కట్టబెట్టనుంది.

అంతరాలయ అర్చన - తలంబ్రాల సేవ

సిటీబ్యూరో, మార్చి18, (నమస్తే తెలంగాణ): శ్రీ రామనవమి సందర్భంగా భక్తుల కోసం తెలంగాణ పోస్టల్, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కలిసి అంతరాలయ అర్చన.. తలంబ్రాల సేవ అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. ఏప్రిల్ 1 వరకు అంతరాలయ అర్చన- కళ్యాణ తలంబ్రాలు, ముత్యాల తలంబ్రాల కోసం రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీస్ శాఖల్లో బుక్ చేసుకోవచ్చని ఓ ప్రకటనలో సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

బెట్టింగ్ కట్టడిలో అలసత్వం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఏపీ, తమళనాడు, అస్సాం, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ పలు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నిషేధిస్తూ చట్టాలు తీసుకొచ్చారు. తెలంగాణలో ఈ యాప్‌లో ఇంటర్‌నెట్‌లో ఓపెన్ కాకూడదు. ఆయా రాష్ట్రాల సరిహద్దులను ప్రామాణికంగా చేసుకొని బెట్టింగ్ యాప్స్ ఓపెన్ కాకూడదు. ఓపెన్ అయ్యాయంటే పోలీసులు చర్యలు తీసుకునేందుకు అవకాశముంటుంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లలో నిర్వాహకులు ఏఐ సహకారాన్ని తీసుకుంటూ నకిలీ జీపీఎస్‌లను ఉపయోగిస్తూ ఆయా వెబ్‌సైట్లు, యాప్‌లు నిషేధమున్న రాష్ట్రాలలోను ఓపెన్ అయ్యే విధంగా చేస్తున్నారు. దీంతో ఆయా బెట్టింగ్ రాయుళ్లు నిషేధమున్న రాష్ట్రాలలోను కోట్ల రూపాయల వ్యాపారాన్ని చేస్తున్నారు. ఇందులో చాలా గేమ్స్‌కు చెందిన వెబ్‌సైట్లు, యాప్‌లు మన దేశ సరిహద్దు అవతలి నుంచే నిర్వహిస్తున్నారు.

బంపర్ ఆఫర్ అంటూ ..

ఆన్‌లైన్ రమ్మీ, ఇతర గ్యాంబ్లింగ్ ఆటలోకి కస్టమర్లను ఆకర్షించేందుకు వివిధ వెబ్‌సైట్లు ఇంటర్‌నెట్‌లో భారీ ప్రకటనలు ఇవ్వడం, ఇన్‌ఫ్లూయెన్సర్స్‌తో ఆయా గేమ్స్ గూర్చి చెప్పించడం చేస్తున్నారు. ఇలా ఆయా వెబ్‌సైట్లో సభ్యత్వం తీసుకుంటే బంపర్ ఆఫర్ ఇస్తామంటూ బుట్టలో పడేస్తున్నారు. ఆట ప్రారంభంలో డబ్బులు ఇచ్చినట్లే చేసి, ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ ఆటపై వినియోగదారులకు మోజు పెంచుతున్నారు. వ్యసనంగా మారడంతో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ ఆటల నుంచి బయటకు రాని పరిస్థితిలో చాలా మంది ఉంటున్నారు. పది సార్లు పెట్టుబడి బడితే ఎనిమిది సార్లు నష్టపోవడం, రెండు సార్లు లాభం వచ్చినట్లు చూపించే లాజిక్స్‌ను బ్యాకెండ్ నుంచి గ్యాంబ్లింగ్ ఆట నిర్వాహకులు చేస్తుంటారు.

బీఆర్ఎస్ హయాంలో ముఠాల ఆటకట్టు

గత బీఆర్ఎస్ హయాంలో ఇలాంటి గ్యాంబ్లింగ్ ఆటలపై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపారు. చైనీయులు బ్యాకెండ్‌లో ఉండి కలర్ ప్రిడిక్షన్ పేరుతో ఒక ఆన్‌లైన్ గేమ్‌ను తయారు చేసి దేశ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలను లాగేశారు. ఈ గేమ్‌లో నష్టపోయిన వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేగంగా స్పందించి ఆయా ముఠాల ఆటకట్టించింది.

కోట్లాది రూపాయల లావాదేవీలు..!

సోషల్‌మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్స్ ప్రభావం నేడు సామాన్య ప్రజలపై చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో పలు వ్యాపార సంస్థలు తమ వ్యాపాభివృద్ధికి ఇన్‌ఫ్లూయెన్సర్‌తో ప్రకటనలు ఇప్పిస్తున్నారు. సాధారణంగా వ్యాపార ప్రకటనలు ఇస్తే తక్కువ మొత్తంలోనే ఆదాయం ఉంటుంది. అదే నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను మార్కెటింగ్ చేస్తే భారీగా ఆదాయం ఉంటుంది. పలువురు ఇన్‌ఫ్లూయెన్సర్స్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన లింక్‌లు తమ సోషల్‌మీడియా ఖాతా ద్వారా తమ ఫాలోవర్స్‌కు చేరే విధంగా మార్కెటింగ్ చేస్తున్నారు. లక్షల్లో వ్యూవర్స్ ఉంటున్నారు. అందులో 10 శాతం మంది అయినా ఆ లింక్‌ను క్లిక్ చేయడంతో బెట్టింగ్ యాప్‌లకు భారీగానే ఆదాయం వస్తుంది. బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్స్ ఇస్తూ కొంత మంది సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ఇన్‌ఫ్లూయెన్సర్స్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని, ముంబై ఢిల్లీ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లూయెన్సర్స్ ఖాతాలలో కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయని పోలీసులకు ప్రాథమికంగా తెలిసినా పట్టనట్లుగా ఇన్నాళ్లు వ్యవహరిస్తూ వచ్చారు. తాజాగా ఒక ఐపీఎస్ అధికారి దీనిపై స్పందించడంతో పోలీసులు కండ్లు తెరిచారనే టాక్ విన్పిస్తోంది.

ఏఐ వాయిస్‌తో సైబర్ మోసం..

సిటీబ్యూరో, మార్చి 18(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో 72 ఏండ్ల వృద్ధురాలిని సైబర్ నేరస్థులు ఏఐ వాయిస్‌తో మోసం చేశారు. బాధితురాలికి అమెరికా న్యూజెర్సీలో ఉండే ఆమె బంధువు నుంచి డబ్బులు కావాలని ఒక వాట్సప్ మెసేజ్ వచ్చింది. దీనిపై ఆ మహిళ తన బంధువుకు కాల్ చేయగా యెస్ అంటూ ఒక వాయిస్ వినిపించింది. నమ్మిన మహిళ రూ.1.97లక్షలను గూగుల్‌పే ద్వారా పంపించింది. ఇదంతా మోసమని తెలిసిన వృద్ధురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏఐ వాయిస్‌లను నమ్మొద్దని అసలు డబ్బులు పంపమని అడిగినప్పుడు పూర్తిగా నిర్ధారించుకోకుండా ఎలాంటి లావాదేవీలు చేయొద్దని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

ఓయూ వీసీపై చర్యలు తీసుకోవాలి

సిటీబ్యూరో, మార్చి18, (నమస్తే తెలంగాణ): ఉస్మానియా యూనివర్సిటీ లో ఎటువంటి ఉద్యమాలు, నినాదాలు చేయొద్దని సర్కులర్ విడుదల చేసిన వైస్ చాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వానికి దారితీస్తోందని వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ విద్యాలయాలలో ప్రజాస్వామ్యిక చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమన్నారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక ,ఆర్థిక,రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఉస్మానియా యూనివర్సిటీ స్పందిస్తుందని, తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజా ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని వారు గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగ హక్కులకు లోబడి ఉద్యమాలు నిర్వహిస్తున్న తరుణంలో ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి హరీష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేష్, గర్ల్స్ నాయకురాలు సౌజన్య పాల్గొన్నారు.

స్పోర్ట్స్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

సాట్స్ చైర్మన్‌కు ఎస్‌జాట్ ప్రతినిధుల వినతి

హైదరాబాద్, ఆట ప్రతినిధి: స్పోర్ట్స్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(సాట్స్) చైర్మన్ శివసేనారెడ్డిని స్పోర్ట్స్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ(ఎస్‌జాట్) ప్రతినిధులు కోరారు. మంగళవారం ఎల్బీ స్టేడియంలో అసోసియేషన్ ప్రతినిధులు సాట్స్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడంతో పాటు క్రీడాభివృద్ధిలో స్పోర్ట్స్ జర్నలిస్టులు, ఎస్‌జాట్ కీలకంగా వ్యవహరిస్తున్నది. చాలా కాలంగా క్రీడా పాత్రికేయులుగా సేవలందిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎస్‌జాట్ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ 'క్రీడా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో స్పోర్ట్స్ జర్నలిస్టుల పాత్ర విలువైనది. క్రీడా పాత్రికేయుల ఇండ్ల స్థలాల విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటా.' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జాట్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సంజయ్, రాజశేఖర్, సాగర్, సునీల్, సాయికిరణ్‌రెడ్డి, మహేశ్, ప్రేమ్, రానా ప్రతాప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి : సీపీఎం

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న పెంటయ్య

రామన్నపేట, మార్చి 18 : ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు కందుల హన్మంతు, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, ముసుకుంట్ల లెనిన్, ఎర్ర రవీందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చావుబతుకుల్లో ఉన్న నా బిడ్డను కాపాడండి ప్లీజ్

భావన (ఫైల్)

రాజాపేట, మార్చి 18 : రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చావుబతుకుల్లో ఉన్న తన బిడ్డను కాపాడాలని ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన ఉల్లోజు వెంకటేశ్ వేడుకున్నాడు. ఇటీవల భువనగిరి పట్టణంలోని రాయగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తన భార్య కల్పన మృతిచెందిందని, కూతురు భావన తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతుందని తెలిపాడు. తమది నిరుపేద కుటుంబమని, దవాఖాన ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని వెంకటేశ్ కోరుతున్నాడు. తన బిడ్డ రాజాపేట జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతుందని తెలిపాడు. ఆర్థిక సాయం చేయదలిచిన దాతలు తన ఫోన్ నెంబర్ 7731912505కు ఫోన్ పే చేయాలని కోరాడు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

వలిగొండ, మార్చి 18 : మండలంలోని అరూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో 2007-08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్స్‌లు, పెన్నులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఆందోళన చెందకుండా శ్రద్ధతో చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోళ